కొనల్లో ఉన్న సత్యం రెండు వేళ్లు నోట్లో బెట్టి ఈల గొ
చింతకు వంద గజాల దూరంలోనున్న చింతకొమ్మల్లోనుండి
ఈల వినవచ్చింది.

వెంకట్రావుదొర గట్టయ్య గొడుగు పట్టుకోగా ఏడ
డుతూ కిర్రుచెప్పుల మోతతో రోడ్డు మీది నుండి వస్తునా
దిగి అడ్డదారిలో ఓ రెండువందల గజాలు నడిస్తే
వస్తుంది. ఆ పెద్ద మార్గంలోనే ఉన్నాయి రెండు చింతలు. వెంక
ట్రావు మొదటి చింత దాటి యాభయి గజాలు నడిచాడు.... మొదటి
చింతమీదినుండి రెండుసార్లు ఈల వినిపించింది.

''ఎవర్రా ఈలలు గొట్టేది ?'' వెంకట్రావు మెడ రిక్కించి
అటూ యిటూ చూశాడు.

''పోలీసోల్లు టేశాన్ల నుంచి గావచ్చు బాంచెన్– కుషీలుండి
ఎవలో ఈలగొట్టినట్టున్నది బాంచెన్....'' గట్టయ్య..

''మందిసొమ్ము మంగళారతి– పీక్కతింటండ్లు లమ్డికొడుకులు
ఇంకో వారం పదిరోజులు సూసి– ఏడివాడ పల్లబడితే లమ్డికొడుకుల
ఎల్లగొట్టాలె. దొరా గట్టిగ– ఏన్నన్న సప్పుడినబడ్తుందా ? లమ్డికొడు
కులు పత్తకు లేకుంట దెంకపోయిండ్లు''

''మళ్ళింక ఏ మొఖం బెట్టుకొని ఊళ్ళెకత్తరు బాంచెన్...
ఊళ్ళెకత్తె సున్నంలకు ఎముక లేకుండ సలుసుక తినరు !'' గట్టయ్య

''ఏదో లమ్డికొడుకులు పిచ్చిలేసినట్టు జేసిరి. పనిజేసుక బతు
కుతె కాదన్నానురా !'' దొర.

దొర చింతకింది కొచ్చాడు.

